***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 26 నవంబర్, 2019.**

వామపక్ష పార్టీల సమావేశం ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కా॥ కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో సిపిఐ(యం) నుండి వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్. బాబూరావు, సిపిఐ నుండి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, యంసిపిఐ(యు) నుండి కాటం నాగభూషణం, ఫార్వర్డ్‌బ్లాక్ నుండి పి.వి.సుందరరామరాజు, సిపిఐ(యంఎల్) లిబరేషన్ నుండి హరినాథ్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

సమావేశం ఈ క్రింది తీర్మానాలు చేసింది.

**1)** విభజనచట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రత్యేకహోదా ఇవ్వాలని మొదలగు డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు డిసెంబర్ 10 నుండి 25వ తేదీలోపు వివిధ జిల్లాల్లో సదస్సులు, ధర్నాలు/దీక్షలు జరపాలని సమావేశం నిర్ణయించింది. నిర్దిష్టంగా ఆయా జిల్లాలకు, ప్రాంతాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర హక్కుల సాధనకు విభజనచట్టంలో హామీల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది.

రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీల పార్లమెంటు సభ్యులు పార్లమెంటు సమావేశాల్లో ఎలుగెత్తి చాటాలని, ఐక్యంగా వీటి సాధనకోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

**2)** జనవరి 8 దేశవ్యాపిత కార్మిక సమ్మెకు సమావేశం సంఘీభావం ప్రకటించింది. సమ్మెకు మద్దతుగా వామపక్షాలు రాష్ట్ర సదస్సుని డిసెంబర్ 20–25 మధ్య విశాఖపట్నంలో జరపాలని సమావేశం నిర్ణయించింది.

**3)** ఫీజుల పెంపుదల తగ్గింపు తదితర డిమాండ్లపై ఢిల్లీలోని జెఎన్‌యూలో జరుగుతున్న పోరాటానికి సమావేశం పూర్తి మద్దతు ప్రకటించింది. నిర్బంధానికి పాల్పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని సమావేశం డిమాండ్ చేసింది.

**4)** దేశం యావత్తు 70వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో మహారాష్ట్రలో బిజెపి కేంద్ర ప్రభుత్వం గవర్నర్ సహాయంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు అందరూ బిజెపి చర్యలను తీవ్రంగా ఖండించాలని సమావేశం కోరింది.

**5)** తెలంగాణా రాష్ట్ర రవాణా సంస్థ (టిఎస్‌ఆర్‌టిసి) కార్మికులు సమ్మెను ఉపసంహరించిన తర్వాత కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ దుర్మార్గంగా కార్మికులను విధుల్లో చేరనీయకుండా అడ్డుకోవడాన్ని సమావేశం గర్హించింది. తక్షణమే ఆర్‌టిసి ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి
వామపక్ష పార్టీల తరపున